నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 16, మే 2024 8 పేజీలు



## తీన్మార్ మల్లన్నని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




8లో...

# రోడ్డెక్కిన అన్నదాతలు



- మందకోడిగా సాగుతున్న కొనుగోళ్లు
- కొనుగోళ్లు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యపురాసులు
- వరి ధాన్యానికి నిప్పు పెట్టి రైతులు ఆందోళన
- దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు
- ఛోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





భువనగిరి/ బీబీనగర్, ప్రభాతవార్త : రెక్కలను ముక్కలుగా చేసుకున్నారు .. పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చారు. అయినా కొనుగోలు చేసే నాధుడే కరువవ్వడంతో ఎండకు ఎండుతూ ... వానకు తడుస్తుండడంతో విసిగి వేసారిన అన్నదాతలు యాదాద్రి జిల్లాలో రోడెక్కి నిరసన తెలియజేస్తున్న దుస్థితి నెలకొంది. నెల రోజులు గడిచిపోతున్నా ధాన్యపు రాసులు కొనుగోలు కేంద్రాలలోనే తూకాల కోసం రోజుల తరబడి నిరీక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి తూకాలు నిలిపివేయడంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చి ప్రైవేటు క్వాంటాల నిర్వహకులు దర్జాగా తూకాలు వేస్తున్నా అటు వైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యాడు. ఇదిలా ఉండగా ... యాదాద్రిభువనగిరి జిల్లాలో 323 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అధికార యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

2లో...



## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎర్పాట్లు

- మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు

8లో...



## పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




8లో...



## తగ్గిన మహిళా ఓటర్ల పోలింగ్ శాతం

- ఓటర్లను రప్పించడంలో విఫలమైన నేతలు
- నల్లగొండ లోక్‌సభ పరిధిలో మహిళల పోలింగ్ 73.08 శాతం
- భువనగిరి లోక్‌సభ పరిధిలో మహిళల పోలింగ్ 75.37 శాతం
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే

ప్రభాతవార్త, సూర్యాపేట: నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల పరిధిలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటమి మహిళా ఓటర్ల చేతుల్లో ఉందని భావించారు. మహిళా ఓటింగ్ శాతం ఎటువైపు మొగ్గుచూపితే సదరు పార్టీ అభ్యర్థి గెలుపొందుతారని ప్రతి ఒక్కరూ అనుకున్నారు. రాజకీయ విశ్లేషకులు కూడా అభ్యర్థులు గెలుప ఓటములను మహిళా ఓటర్లే నిర్ణయిస్తారని ఆశించారు. అనుకున్న అంచనాలు తారుమారయ్యాయి. పోలింగ్‌లో పురుషులదే ఆధిక్యత కనిపిస్తుంది. ఓటర్లను రప్పించడంలో నేతలు విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. పనుల నిమిత్తము ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని పోలింగ్ రోజున రప్పించడంలో వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు నిర్లక్ష్యం చేసిన ఫలితంగానే మహిళా పోలింగ్ శాతం తగ్గిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



2లో...

# తగ్గిన మహిళా ఓటర్ల పోలింగ్ శాతం

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని, ఓటును సమర్ధవంతంగా వినియోగించుకున్నప్పుడే సమర్థులు, సమర్ధవంతమైన ప్రభుత్వము ఏర్పడుతుందని విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పోలింగ్‌లో మహిళలు పాల్గొనక పోవడం గమనించదగ్గ విషయం. ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతుంది. వివిధ రంగాలలో పురుషులతోపాటు మహిళలు పోటీపడుతున్న సంగతి తెలిసిందే. కొన్ని చోట్ల మహిళలదే ఆదిక్యత కనిపిస్తుంది. ఈ నెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో మాత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాతంలో మహిళలు వెనకబడ్డారు. దీంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఊహించిన అంచనాలు తలకిందులు అవుతున్నాయి. నల్లగొండ లోక్‌సభ పరిధిలో మహిళా ఓటర్లు 8,80,453 మంది ఉండగా 6,43,450 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళల పోలింగ్ శాతం 73.08గా నమోదయింది. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 2,37,003 మంది మహిళలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. అదేవిధంగా భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 9,10,030 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 6,86,003 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోగా 75.37 శాతం మహిళా పోలింగ్ నమోదయింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో 2,24,087 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోలేదు. దీంతో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపనుంది. ఇది ఇలా ఉండగా నల్లగొండ లోక్‌సభ పరిధిలో పురుషుల ఓటింగ్ శాతం 74.99 శాతం నమోదు కాగా, భువనగిరి లోక్‌సభ పరిధిలో 78.20 శాతం పురుషుల ఓటింగ్ మహిళల కంటే ఎక్కువగా నమోదైనట్లు స్పష్టంగా తెలుస్తుంది. నల్లగొండ లోక్‌సభ స్థానంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా 75.59 శాతం మహిళల పోలింగ్ నమోదు కాగా భువనగిరి లోక్‌సభ స్థానంలోని మునుగోడు నియోజకవర్గంలో అధికంగా 82.67 శాతం మహిళల పోలింగ్ నమోదయింది. దేవరకొండ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో తక్కువగా మహిళల పోలింగ్ నమోదైనట్లు స్పష్టమవుతుంది. దేవరకొండలో 69.21 శాతం మహిళల పోలింగ్ నమోదు కాగా, ఇబ్రహీంపట్నంలో 65.91 శాతం మహిళల పోలింగ్ నమోదయింది. ఇది ఇలా ఉండగా నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 17,651 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 1.02 శాతం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నమోదయింది. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గానికి 2019లో జరిగిన పోలింగ్‌లో 74.13 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ నెల 13న జరిగిన పోలింగ్‌లో 75.04 శాతం నమోదయింది. పోలింగ్ శాతాన్ని మాత్రం పెంచగలిగారు. అభ్యర్థుల గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా ఎక్కడ చూసినా పోలింగ్ సరళిని చర్చించుకోవడమే కనిపిస్తుంది. నలుగురు ఒకచోట చేరగానే లెక్కలు వేసుకోవడం సరిపోతుంది. మాట మాట పెరిగి పందాలు కాసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఓటరు దేవుళ్ళు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

# రోడ్డెక్కిన అన్నదాతలు



మొదటి పేజీ తరువాయి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడిచిపోతున్నా జిల్లాలో ఏ కొనుగోలు కేంద్రాలను చూసినా తూకాలు వేసిన బస్తాలు .. ఎగుమతి కోసం నిరీక్షణ చేస్తున్న బస్తాలు, తూకాల కోసం ఎదురుచూస్తున్న ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి తప్పా ... రైతుల గోసలు మాత్రం తీర్చే నాధుడే కరువవ్వడంతో ఈ నెల 13న పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో తూకం వేసిన బస్తాలను ఎగుమతి చేస్తేనే ఓటు హక్కును వినియోగించుకుంటామని పోలింగ్ కేంద్రాల ముందు ధాన్యం బస్తాలతో తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంఘటన మరువకముందే భువనగిరి మండలం సూరపల్లి గ్రామం మదిరె బీఎస్ తండాలో ధాన్యాన్ని తూకం వేయడం లేదంటూ ఏకంగా ధాన్యం నింపుకొచ్చిన బస్తాలతో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బైఠాయించి రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనలతో తేరుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని తూకాల కోసం నిరీక్షణ చేస్తున్న ధాన్యపు రాశులను తూకాలు వేయడంతో పాటు తూకాలు వేసిన బస్తాలను ఎగుమతి చేయడంతో మిల్లులకు వెళ్లిన ధాన్యం బస్తాలను సకాలంలో దిగుమతి చేసుకునేలా మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం అటువంటి ఆలోచన కసరత్తు కనిపించడం లేదని స్థానిక వ్యవసాయ రైతాంగం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఏకంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ మండలం, గూడూరు మండల కేంద్రంలోని టోల్‌ఫ్లాజా వద్ద ధాన్యంతో నింపుకొచ్చిన బస్తాలతో తీవ్ర నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో జాతీయ రహదారిపై గంటల తరబడి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఇదిలా ఉండగా బుక్కెడు బుక్కెడు నీళ్ళు తాగుతూ కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలను దక్కించుకుని పండించిన పంటను అమ్ముకున్నామని కొనుగోలు కేంద్రాలకు వస్తే తమ గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అంటూ బక్కచిక్కిన బక్క రైతులు సంబంధిత అధికార యంత్రాంగంపై దుమ్మెత్తి పోస్తున్నారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకం వేయకపోవడంతో అకాల వర్షాలకు తడిసి ముద్దవ్వడంతో ధాన్యం మొలకెత్తే పరిస్థితి దాపురించింది. తూకం వేసిన బస్తాలను ఎగుమతి చేసుకుని మిల్లులకు వెళ్ళిన లారీలు, డీసీఎంలు, మిల్లల వద్ద రోజుల తరబడి దిగుమతి నోచుకోకపోతుండడంతో గుండాల, ఆత్మకూరు, మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్, రామన్నపేట మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో తూకాలు మందకోడిగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఒక వైపు జారీ చేస్తున్నా కొనుగోలు కేంద్రాలు నిర్వహించే నిర్వహకులు, ధాన్యం కొనుగోళ్ళను మానిటరింగ్ చేసే అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షణ చేస్తుండడంతో తూకాలు జరగక అన్నదాతలు అన్నమో రామచంద్రా అని హరిగోసలు పడుతున్నారు. ఇంతటి కన్నీళ్ళ వెతల నడుమ కొట్టుమిట్టాడుతున్న కర్షకులకు తోడు నివ్వాల్సిన అదికార యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలను వేగవంతంగా చేపట్టాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దావుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.









# లబ్ధిదారులకు డబల్ బెడ్ రూములు కేటాయించాలి



### మౌలిక సదుపాయాలు కల్పించాలి
### ప్రభుత్వం స్పందించకపోతే మేమే గృహప్రవేశం చేయిస్తాం
### సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెం వద్ద 2015లో శంకుస్థాపన చేసి నిర్మించిన 565 డబల్ బెడ్ రూమ్‌లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చశ్త్రారు. బుధవారం సింగన్నగూడెంలోని డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించి పనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. ఓట్ల రాజకీయాలతో వారికి పట్టాలు ఇచ్చి ఇండ్లు కేటాయించలేదన్నారు. కోట్ల రూపాయల సంపదతో నిర్మించిన డబల్ బెడ్ రూములు వినియోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. త్రాగునీరు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద రక్షణ లేకపోవడంతో ఇంటి కిటికీలను డోర్లను దొంగలు ఎత్తుకు పనుతున్నారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా పరిశీలించారు. తప్ప పరిష్కరించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఐక్యం చేసి నిరసన తెలుపడంతో పాటు ఆ గదులను వాటికి పట్టాల ప్రకారం కేటాయించచి గృహ ప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, నాయకులు బందెల ఎల్లయ్య, అన్నంపట్ల కృష్ణ, చింతల శివ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 12 జిల్లాల ఏఆర్‌వోలు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ శాసన మండలి ఉప ఎన్నికలో బ్యాలెట్ బాక్స్‌లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, శిక్షణ కార్యక్రమాల, నిర్వహణపై పలు సూచనలు చేశారు. శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు సరిపడా బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అనుమతులు, ఎన్నికల ప్రచారం, ఎన్నికల ర్యాలీలు, అభ్యర్థులు పాటించాల్సిన విషయాలపై, పాటించకూడని అంశాలపై అభ్యర్థులకు బుధవారం జరిగిన సమావేశంలో అవగాహన కల్పించామని రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఎన్నికల సంఘం అధికారులకు తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి ఏఆర్వోలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ నిర్వహించాలని, అభ్యర్థులకు అనుమతులు మాన్యువల్‌గా ఇవ్వాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల లాగానే ఎఫ్ ఎస్‌టి టీమ్స్ కొనసాగుతాయని తెలిపారు. అదనపు ఎన్నికల అధికారులు సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్ కుమార్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి పాల్గొనగా, నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మిర్యాలగూడ ఆర్‌డిఓ, ఏఆర్ఓ శ్రీనివాసరావు, చండూరు ఆర్‌డిఓ, ఏఆర్ఓ సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### క్వీంటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి : సిపిఎం

*బీబీనగర్, మే 15 ప్రభాతవార్త*

రైతులు పండించిన పంటలను వేగవంతంగా కాంటాలు చేసి కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీబీనగర్ మండలం వెంకిర్యాల, పల్లెగూడెం గ్రామాల్లోని సింగిల్‌విండో వరి ధాన్యం కేంద్రాలను సిపిఎం ప్రతినిధులు బుధవారం సందర్శించారు. ఈ సందర ్బంగా రైతులు కాంటాలు కాక పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం విడనాడాలని, మార్కెట్‌లోకి వచ్చిన ధానంను వేగవంతంగా కాంటాలు చేస్తూ కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటి వరకు 50 శాతం ధాన్యంను కొనుగోలు చేయలేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంకు కీ ్వంటాకు రూ.500 బోనస్‌ను అందించాలన్నారు. లేని పక్షంలో రైతులను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారీ ఉద్యమాలను చేపడతామన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బండారు శ్రీరాములు, మంద యాదగిరి, ఆకుల నర్సింహా, నక్కిర్తి అశోక్, నరసింహా, తలారి బుచ్చమ్మ, ఆకుల శ్రీనివాస్, సిహెచ్.బుచ్చయ్య, బచ్చిగళ్ల గౌరమ్మ తదితరులున్నారు.

## భువనగిరిలో బిజెపిదే విజయం

*చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ భారీ విజయం సాధించడం ఖాయమని పలువురు బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బిజెపి సమీక్షా సమావేశం కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. దేశంలో మోడీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమని, జూన్ 4న సంబరాలు నిర్వహించుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బిజెపిలో చేరిన సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామనగోని శంకర్, దూడల భిక్షం, దాసోజు భిక్షమాచారి, వెంకటేశం, కాసలు వెంకటేశం, పోలోజు శ్రీనివాస్‌చారి, వనం ధనుంజయ్య, మొగిలయ్య, రంగయ్య, సురేష్, అశోక్, బూత్ అధ్యక్షులు తదితరులున్నారు.

## వేగవంతంగా కాంటాలు చేయాలి

*చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త*



రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలిగించవద్దని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లసింగారం, మందోళ్లగూడెం, నేలపట్ల, ఎస్.లింగోటం, జైకేసారం, అంకిరెడ్డిగూడెం, పంతంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం సందర్శించారు. రైతులు వరి ధాన్యంను వెంట వెంటనే కాంటాలు చేయాలని, కాంటాలు అయ్యిన బస్తాలను త్వరిత గతిన ఎగుమతి లేయాలని, మిల్లుర్లు సైతం వచ్చిన ధాన్యంను సజావుగా దిగుమతి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీశైలం, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే వీరేశానికి ఆహ్వానం

**చిట్యాల, మే 15,ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేని గూడెం గ్రామంలో ఈనెల 19, 20, 21 తేదీల్లో నిర్వహించు బ్రహ్మోత్స వాలకు ముఖ్యఅతిథిగా హాజరు ావాలని కోరుతూ ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆహ్వాన పత్రికను కమిటీ బాధ్యలు అందజేశారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సైదులు ముదిరాజ్, దేవనక పెద్దులూ, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 18న ప్రతిభా పురస్కారాలు ప్రదానం

*నల్లగొండ అర్బన్, మే 15, ప్రభాతవార్త:*



గాంధీ గ్లోబాల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో మే 18 శనివారం రోజున స్థానిక డైట్ కాలేజీ కాళోజి ఆడిటోరియం నందు నల్లగొండ మండల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 2023-24 విద్యా సంవత్సరం ఫలితాలలో ప్రతి స్కూల్ టాపర్స్ 79 మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యా రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న నల్లగొండ మండల ప్రభుత్వ పాఠశాలల 27 మంది ప్రధానోపాధ్యాయులకు ప్రతిభ పురస్కార మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిలాన విద్యాశాఖ అధికారి బొల్లారపు బిక్షపతి, విశిష్ట అతిథులుగా డైట్ ప్రిన్సిపల్ నరసింహ, డిసిఇబి సెక్రెటరీ కొమ్ము శ్రీనివాస్, నల్లగొండ ఎంఈఓ కొమ్ము అరుందతి శ్రీనివాస్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చీఫ్ అడ్వైజర్ ఎం.వి.గోనారెడ్డిలను ఆహ్వానించాడం జరిగింది. కావున ఈ కార్యక్రమానికి ఎస్ఎస్సి టాపర్స్ ప్రధానోపాధ్యాయులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. డిఇఓని ఆహ్వానించిన వారిలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రతినిధులు ఎండి అజీజ్ ముక్కాముల నరసింహ యాదవ్, పి హరిదీప్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ వ్యవస్థలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల గౌరవం అందించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గత 12 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు.

## పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

*కట్టంగూర్, మే 15,ప్రభాతవార్త*

మండలంలోని పలువురి కుటుంబాలను బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. తొలుత మండలంలోని రామచంద్రాపురంనకు చెందిన బొడ్డుపల్లి గౌరయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అయిటిపాముల మండలే ంద్రానికి చెందిన చౌగోని వెంకన్నగౌడ్ మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచి బెజవాడ సరోజన సైదులు, పలువురు కా ంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

## మానసిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య

*బీబీనగర్, మే 15 ప్రభాతవార్త*



మానసిక ఇబ్బందులను తాళలేక యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బీబీనగర్ మండలంలో చోటు చేసుకుని. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామానికి చెందిన బిట్కూరి వెంకటేశం-స్వరూపల కుమారుడు బిట్కూరి మనోహర్(25) అదే గ్రామానికి చెందిన భూమిక అనే యువతిని ప్రేమ వివాహం చేసుకన్నాడు. అనంతరం వారి ప్రేమ వ్యవహారంలో మనస్పర్థలు రావడంతో మృతుని భార్య మృతి చెందింది. ఈ విషయంలో మనోహర్‌పై కేసు నమోదు కావడం జైలుకు సైతం వెళ్లి వచ్చాడు. ఇటీవల రెండు నెలల క్రితం జైలు నుంచి వచ్చిన తర్వాత తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాడు. బుధవారం ఉదయం బీబీనగర్‌లోని సాన్‌తోన్ వెంచర్‌లో చెట్టుకు ఉరేసుకని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వృద్ధులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ

*నల్లగొండ అర్బన్, మే 15, ప్రభాతవార్త:*



మదర్ థెరిస్సా హోమ్‌లో పండ్లు, బ్రెడ్ల పంపిణీ. రామగిరిలోని మథర్ థెరీసా హోమ్‌లో బుధవారం నెస్టిల్ కంపెనీ ఆధ్వర్యంలో వృద్ధులకు, మానసిక దివ్యాంగులకు కంపెనీ ప్రతినిధి లక్ష్మి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్, పాలు ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులకు మానసిక దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయమని తమ కంపెనీ ఆధ్వర్యంలో ప్రతి వారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి, మల్లికా, రాగినయ్య, రాంబాబు, బాలు, నారాయణస్వామి, అంజయ్య, జంజీరాలగిరి సింగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష మెజార్టీతో రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయం

..బైకని రాములు



**చింతపల్లి,15మే,ప్రభాతవార్త:** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కుందూరు రఘువీర్‌రెడ్డి లక్ష మెజార్టీతో విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకని రాములు బుధవారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన కార్యకర్తలకు ఎన్ని అవమానాలు జరిగినా ఆర్థిక వసతులు లేకున్నా కొంతమంది ధనబలంతో ఇబ్బందులు పెట్టినా గ్రామ కార్యకర్తలందరూ కష్టపడి మూకుమ్మడిగా పని చేసి రఘువీర్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలందరికీకృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వసతులు లేకున్నా పార్టీ పెద్దల సహాయంతో ఎన్నికల బూత్‌లలో టిఆర్ఎస్‌కు వెతికినా ఏజెంట్ లేకుండా పని చేయడం జరిగిందని ఆయన ప్రకటనలో వెల్లడించారు. కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఆర్థిక నష్టాలు చేసినా చెక్కు చెదరకుండా కష్టపడి ఇప్పటిదాకా నాలుగు పర్యాయాలుగా సర్పంచుల గెలుపుకు పని చేసిన కార్యకర్తల రుణం తీర్చుకోలేమని అన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్ అడ్మిషన్‌ల ప్రక్రియ

నడిగూడెం,మే15,ప్రభాతవార్త :

2024 - 2025 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకుల పాఠశాలలలో ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను అడ్మిషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నెల 1 నుంచి కళాశాలల్లో అడ్మిషన్‌లను తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 220 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకుల కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ, సంవత్సరాల్లో అడ్మిషన్‌ల ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ నెల 31 వరకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. జూన్ 30 నాటికి అడ్మిషన్‌లను పూర్తిగావించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జూన్ 01 నుంచి జూనియర్ కళాశాలల్లో పునఃప్రారంభం కానున్నాయి. 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను నేరుగా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్‌కు అవకాశం కల్పిస్తున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్‌లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో కూడా విద్యార్థులు ఆశించిన ఫలితాలను సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా 92 శాతం ఫలితాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్‌ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో విద్యార్థుల సంఖ్య పెంపుకు జూన్ 1 నుంచి లెక్చరర్‌లు మరింత దృష్టి సారించనున్నారు. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.




# అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

నడిగూడెం,మే15,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అర్హులందరికి రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చినందున వెంటనే జారీ చేయాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు. ప్రజాపాలనలో ఎంతోమంది రేషన్‌కార్డులకు ధరఖాస్తులు చేసుకున్నారు. అంతకుముందు కూడా తహసిల్దార్ కార్యాలయాల్లో రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో రేషన్‌కార్డులు అందజేయడంతో పాటు నిత్యావసర వస్తువులు అయిన పంచదార, పామాయిలు, గోదుమలు, తదితర వస్తువులను అందజేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో చేసిన ధరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కూడా ఎన్నికల ప్రక్రియ పూర్తి అవ్వగానే రేషన్‌కార్డులు అందజేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటించారు. ప్రభుత్వ పథకాలను పొందాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి అయినందున వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు.

# హస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

నడిగూడెం,మే15,ప్రభాతవార్త :

మండలంలో అంతర్గత సీసీ రోడ్లను నిర్మించిన తరువాత డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్తంగా తయారైంది. సీసీ రోడ్లను నిర్మించడంతో మురుగు కాలువలను సక్రమంగా నిర్మించక మురుగునీరు అక్కడే నిలిచిపోతుంది. వర్షాలు కురిసినప్పుడు మురుగునీరు రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. వీదుల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి నెలకొంది. సిమెంట్ రోడ్ల నిర్మించేటప్పుడు డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండడంతో సీసీ రోడ్లను నిర్మించి కూడా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో ఎన్నో వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. మురుగు కాలువలను సక్రమంగా నిర్మించి మురుగునీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వచ్చేది వర్షాకాలం అయినందున డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపరచాలని అన్నారు.

# సమాజ సేవలో యశోద ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

మునగాల ప్రభాతవార్త:



సమాజ సేవలో యశోద ఫౌండేషన్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్కా రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బారకత్ గూడెం గ్రామానికి చెందిన నూకమల అక్కమ్మ రాములు కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూకమల్ల రాములు అక్కమ్మ కుటుంబం ఎంతో దినస్థితిలో ఉండడంతో వారి జీవించడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మేము నిత్యవసర సరుకులు అందజేశామని, పోలిశెట్టి నవీన్ కుమార్ బియ్యం, డబ్బులను చల్ల గురవయ్యలు అందజేశారు. పలువురి దాతలతో మాట్లాడి కొంతమేర సహాయం చేసేందుకు యశోధ ఫౌండేషన్ ముందు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యశోధ ఫౌండర్ సభ్యులు ఓరు గంటి రవి, చల్ల గురవయ్య, ఆర్ఎంపీ గోలి పూర్ణ శంకర్, కుమ్మరి వెంకన్న, బాల బోయిన ఉపేందర్, బోనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అనాథ వృద్ధా ఆశ్రమంలో పండ్లు పంపిణీ

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముకుందాపురం అనాధ వృద్ధా ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేపట్టారు. తాడువాయి గ్రామానికి చెందిన మాతంగి అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంతోష వేడుకల్లో అనాథలను ఆదరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి సైదిబాబు, నాగిరెడ్డి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలవర పెడుతున్న వీధి కుక్కల కాటు

కోదాడ టౌన్,ప్రభాతవార్త:



కోదాట పట్టణంలో వీధి కుక్కల స్వైర వీహారంతో పలువురు ఇబ్బందుల పాలు అవుతున్నారు. వీధి కుక్కల స్వైర విహారాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు సాంకేతిక కారణాలు చూపిస్తూ తమకు సంబంధం లేదని వ్యవహరించడంతో సమస్య తీవ్రస్థాయిలో చోటు చేసుకుంటుంది. కోదాడలోని 30 పడకల వైద్యశాలలో 2024 జనవరి నుండి నేటి వరకు పెద్ద సంఖ్యలో కుక్క కాటుకు గురైన వ్యక్తులు చికిత్స తీసుకోవడమే సమస్త తీవ్రతకు నిదర్శనం. జనవరిలో 444 మంది, ఫిబ్రవరి 370 మంది, మార్చి నెలలో 323 మంది కుక్కకాటుకు చికిత్స చేయించుకోవడం ఈ విషం తీవ్రతను స్పష్టం చేస్తుంది. దీనికి తోడు పలువురు ప్రభుత్వ వైద్యశాలతో సంబంధం లేకుండా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన సంఘటనలు కూడా పట్టణంలో చోటుచేసుకున్నాయి. కోదాడ వైద్యశాలలో కుక్క కాటుకు చికిత్స పొందిన వ్యక్తులలో పట్టణాలతో పాటు పరిసర మండలాల నుండి వచ్చిన వ్యక్తులకు కూడా చికిత్స అందించినట్లు వైద్యశాల సూపర్డెంట్ డాక్టటర్ దశరథనాయక్ తెలిపారు. ఈ విషయంపై కోదాడ మున్సిపల్ కమీషనర్‌ను సంప్రదించగా వీధి కుక్కలను పట్టుకున్నట్లయితే తమపై కేసులు అవుతునందున తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని చెప్పడం గమనార్హం. అసలే వేసవికాలం కావడంతో చిన్నారులు వీధుల్లో ఆటపాటల్లో ఉన్నప్పుడు ఈ వీధి కుక్కలతో ప్రమాదం పొంచి ఉన్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడదను నివారించడానికి చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు కోదాడలో కూడా చోటు చేసుకునే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించడం అమానుషం

-నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి: టీఎస్ యుటిఎఫ్

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులపై నారాయణ ఖేడ్ ఆర్డిఓ పోలీసులు చేత లాఠీచార్జి చేయించడానికి టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావులు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. జీవో 61 ప్రకారం పీఓలకు రోజుకు రూ.600, ఓపీఓలకు రూ.400 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కి సహాయ రిటర్నింగ్ అధికారులు రెమినరేషన్ చెల్లింపులో కోతలు విధించడం అన్యాయం అన్నారు. జీవో ప్రకారం రెమినరేషన్ చెల్లించాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే పోలీసుల చేత కొట్టించడం అప్రజాస్వామికం అన్నారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్‌డిఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# ఎన్నికల విజయవంతనికి కృషి చేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో నల్గొండ పార్లమెంట్ ఎన్నికలు విజయ వంతంగా పూర్తిచేసిన అన్ని శాఖల ఉద్యోగులకు కోదాడ ఆర్డీఓ, ఎన్నికల అధికారి సిహెచ్.సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉద్యోగులు అధికారుల సమిష్టి కృసితో ఎన్నికల ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేశామని సంతృప్తి వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగిందని ఆయన తెలిపారు. ఓటింగ్ కూడా పార్లమెంట్ నియోజకవర్గంలో కోదాడ ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తిగా భాగస్వాములైన కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని అన్ని మండలాల తహసిల్దార్‌ల, రెవెన్యూ సిబ్బంది, స్టేట్ లెవెల్, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ల కృషిని ఆయన అభినందించారు..

# బత్తులలకు ఘన స్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి,మే 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని నల్లగొండ బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ" వ్యాపార సంస్థను ప్రారంభించడానికి విచ్చేసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో ఎదుగుతూ పార్టీ బలోపేతానికి తోడ్పడుతున్నారని అన్నారు.ఎన్నికల సందర్భంగా కృషి చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు.వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్య తీసుకోవాలి

## టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

*హుజూర్‌నగర్‌టౌన్ మే 15 ప్రభాతవార్త*

ఎన్నికల విధుల్లో పాలొ ్గన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెము ్యనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీఛార్ ్జ చేయించిన అధికారులపై మరియు లాఠీలతో దాడి చేసిన పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని టిఎస్ హుజూర్‌నగర్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణలు డిమాండ్ చేశారు. రెము ్యనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడి ్డ, మరియు ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీవో ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేసి ఉపాధ్యాయులను గాయపరచడం అమానుషమన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా హక్కులపై ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీవో, మరియు పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని ఎడల రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి యుటిఎఫ్ సిద్ధంగా ఉందన్నారు.

# కొత్తగూడెం గ్రామంలోని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి, మే 15 ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తగూడెం గ్రామంలోని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం ధర్మారం గ్రామం ఆయన నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దొనకొండ రమేష్, కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి గ్రామాభివృద్ధి గురించి చర్చించి గ్రామంలో మంచి నీటి సమస్య, రెండు బోరు మోటారుల కావాలి అని, సీసీ రోడ్లు వేయాలని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మంచి నీటి సమస్య లేకుండా చేయాలని డీఈ గ్రామానికి వెళ్లి సమస్య



పరిష్కారం వెంటనే చేయాలని ఆదేశించారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి విజయ్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంను విజయవంతం చేయాలి

## యేకుల సురేష్

*కొండమల్లేపల్లి, మే 15 ప్రభాతవార్త:*

మే 27న నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట ్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్నందున దేవరకొండ ని యోజకవర్గ స్థాయి సన్నాహక సమా వేశం మే 16 ఉదయం 10గ ంటలకు దేవరకొండ పట ్టణంలోని డిండి రోడ్డులో గల పీపీఆర్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చే యడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ద ేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ పట్టభద్రుల నల ్లగొండ - ఖమ్మం- వరంగ ల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పా ల్గొననున్నారు.



కావున దేవర కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలిపి అనుబంధ సంఘాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు యేకుల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించిన ఆర్డీవోపై చర్య తీసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త*

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీఛార్ ్జ చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేరేడుచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య, బి.అక ్కయ్యబాబులు ఖండించారు. బుధవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఆర్డీవో, పోలీసులపై చర ్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒకే రకమైన రెమ్యునరేషన్ ఇవ్వాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ (పివో), అసిస్ె ్టంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపివో)లకు రోజుకు రూ.600లు, అదర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపివో)లకు రూ.400, రాష్ట్ర ప్రభుత్వం జివో.నెం.691ని ఈనెల 11న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సా పూర్, సిద్దిపేట, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో పివో, ఏపివోలకు రూ.3150లు చెల్లించగా, నారాయణ్‌ఖేడ్‌లో రూ.2400లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రమంతటా ఒకే విధమైన రెమ్యునరేషన్ చెల్లించాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ సిబ్బందికి రెము ్యనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు నారాయణఖేడ్‌లో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడి ్డ, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీవో ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేసి ఉపాధ్యాయులను గాయపరిచారని, నిబంధనలు పాటించకుండా ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీవో పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి రెమ్యునరేషన్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యాపేట వార్త



మెతే, పెన్‌పహడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# నిలిపివేసిన ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

*మోతే,15మే,ప్రభాతవార్త:*

ఉపాధిహామీ కూలీలకు పాన్ కార్డు లేదని నెపంతో పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూలీలు పనికి వచ్చిన వేతనాలను పంపి ణి చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ వ్య వసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు బుధవారం ఒక ప్రక ట నలో ఆరోపించారు. మండ ల పరిధిలోని రాఘవాపురం ,నా మవరం గ్రామ ఉపాధి కూలీలకు సుమారు 20 లక్షల రూపాయలు ప్రభు త్వం నుండి మంజూరై



కూలీల ఎకౌంట్‌లలో జమ అయినప్పటికీ పాన్ కార్డు లేదనే సాకుతో పోస్టల్ అధికారులు నెలలు గడుస్తున్నా ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు విడుదల చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు కూలీలకు వేతనాలు రాకపోవడంతో దుర్భర జీవితాలను గడుపుతున్నారని అన్నారు.తక్షణమే ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సాయం అందజేత

*నూతనకల్,15మే,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట వెంకన్న (రేకుల) ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు. బుధవారం గ్రామానికి చెందిన ప్రజలు మృతుని కుటుంబానికి 85వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గంట రామకృష్ణ,రవి శంకర్, నరేష్,రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య,మల్లారెడ్డి, గంట వెంకన్న ,బాధావత్ నవీన్, బాదవత్ రవి, సోమ్లా ,మేడి నరేష్, పరశురాం,మధుసూదన్, మృతుని కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి

## -ఎమ్మెల్యేలు వేముల, బిఎల్ఆర్

*నార్కట్‌పల్లి,మే 15 ప్రభాతవార్త*

ఆర్థికంగా ముందుకు సాగడానికి అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో యువత ఎదగాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని నల్లగొండ బైపాస్ వద్ద నూకల విజయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన "మద్రాస్ ఫిల్టర్ కాఫీ" వ్యాపార సంస్థను ఆయన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ఫిల్టర్ కాఫీ వంటి ఆలోచన రావడమే వారి వ్యాపార కిటుకు అని వ్యాపారం తప్పక పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కేవలం ప్రభుత్వం పైనే ఆధారపడకుండా తమ స్వశక్తిని



నమ్ముకుని ముందుకు సాగాలనే యువతకు విజయ్ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, గడుసు



శశిధర్ రెడ్డి, లింగాల రాములు, యానాల రాంరెడ్డి, మట్టిపల్లి శ్రీను, జాల సైదులు, నర్సింహ్మా, చందు, దోసపాటి ప్రసాద్, ఇడుకుళ్ళ సంపత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, పుల్లెంల అచ్చాలు గౌడ్, వేముల నర్సింహ్మా, ఆదిమళ్ళ నాగరాజు, నాగరాజు, శ్రీపతి గణేష్, తెలుసూరి నర్సింహ్మా , వినయ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఆవరణలో పూజకు అవసరమయ్యే పూలు పండ్లు ఆకుల మొక్కల పెంపకం

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>





రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయిమ మందిరంలో విశేష పూజలు జరగడంతో పాటు పూజకు అవసరమయ్యే పూలు, పండ్లు, ఆకుల మొక్కల పెంపకం నిర్వహిస్తున్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ అధికారి దినకర్, కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ప్రోత్సాహ సహకారంతో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ రజిత మొక్కలను అందించగా కూలీలు అన్ని మొక్కలు పెరిగేలా నాటారు. నిత్యం పర్యవేక్షణ, శ్రద్ధతో మొక్కలకు నీటిని అందిస్తూ జాగ్రత్తగా కాపాడడంతో నూరు శాతం మొక్కలు బ్రతకడంతో దాదాపు నెల రోజుల పూజకు అవసరమయ్యే పూలు, పండ్లు, ఆకులు అందుతున్నాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిత్యం ఆలయంలోని దేవత మూర్తులకు పూలు, పండ్లు, ఆకులు ఇవే మొక్కల నుండి సేకరించి సాంప్రదాయంగా శాస్త్రోప్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలోని శ్రీ వినాయక, వెంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు, శ్రీ సీతారామచంద్రస్వామి, ఆంజనేయ స్వామి, లక్ష్మణుడు, శివపార్వతులు, షిరిడి సాయి, అయ్యప్ప స్వామి, నవగ్రహాలు, శ్రీ వాసవి మాత, శివుడు ఇతర దేవత మూర్తులకు ఆలయం ఆవరణలో పెరిగిన చెట్ల నుండి పూలను, ఆకులను సేకరించి ఆలయ అర్చక స్వామి నిత్యం పూజలు జరుపుతున్నారు. అంతే కాకుండా ప్రతినెల మాఘ అమావాస్య రోజు అవసరమయ్యే త్రిదళం, ప్రతి 15 రోజులకు ఏకాదశి పర్వదినం రోజు అవసరమయ్యే తులసీదళాలను ఈ చెట్ల నుండి సేకరిస్తున్నారు. మహిళా భక్తులు ఇతర భక్తులు పూజ చేసే చెట్లను కూడా ఈ ఆలయ ఆవరణలో పెంచుతున్నారు. ఆలయంకు వచ్చిన భక్తులు అట్టి మహిమాన్విత చెట్లకు ప్రదక్షిణలు చేసి, దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఆలయంలో విశేష చెట్లకు పూజలు చేసిన భక్తులు తమ కోరికలు నెరవేరడంతో తిరిగి ఆలయంకి వచ్చి దర్శనం చేసుకొని తమ మొక్కులు చెల్లించుకొని భక్తులు ఆలయ నిర్వాహకులతో సంతోషాన్ని పంచుకుంటున్నారు. అనేక ప్రత్యేక విశేష పూజలు జరుగుతున్న ఏకైక ఆలయంగా రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్యాత్మిక సేవా చింతన గల ప్రజల ప్రశంసలు, ప్రోత్సాహకాలు పొందుతూ వస్తుంది. మరిన్ని కార్యక్రమాలు మున్ముందు కొనసాగిస్తామని నిర్వాహకులు చెబుతూ ఆలయానికి విచ్చేస్తున్న దాతలు భక్తులు ప్రోత్సహిస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# వరికోత మిషన్‌తో తీసుకవెళ్తున్న డిసిఎం బోల్తా

## -ముగ్గురికి తీవ్ర గాయాలు

<u>శాలిగౌరారం ప్రభాతవార్త:</u>



వరికోత మిషన్‌ను తీసుక వెళ్తున్న డీసీఎం ప్రమాదవశాత్తు బోల్తా పడిన సంఘటనలో ముగ్గురికి త్రీవ గాయాలు అయ్యాయి. గాయాలైన ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో మిర్యాలగూడ నుంచి వరంగల్‌కు ఏపీ 29 డీ 5764 నెంబర్ గల డీసీఎం వరికోత మిషన్‌ను లోడు చేసుకొని బయలుదేరింది. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారం వద్ద జాతీయ రహదారి పైన ఎదురుగా వేగంగా వస్తున్న లారీని, వరికోత మిషన్‌ను తీసుకువెళ్తున్న డీసీఎం డ్రైవరు ప్రక్కకు తప్పించారు. అదుపు తప్పిన డీసీఎం బోల్తాపడింది. ఈ సంఘటనలో డీసీఎం డ్రైవర్ కత్తుల శివరాజుకు నడుము విరిగి తీవ్ర గాయాలు కాగా వరికోత మిషన్ ఆపరేటర్ రాయి చంద్రకు, క్లీనర్‌కు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో వీరిని స్థానికులు నల్గొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బోల్తా పడిన డీసీఎం, వరికోత మిషన్ నుజ్జు నుజ్జు అయ్యాయి. ఇది ఇలా ఉండగా సందేట్లో సడేమియా చందంగా బోల్తా పడిన డీసీఎం టైర్లను, వరికోత మిషన్ టైర్లను, ఇతర పరికరాలను కొందరు దొంగిలించినట్లు డీసీఎం యజమాని బచ్చు శ్రీనివాస్ శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించిన అంబేద్కర్ యూత్

## -రూ.30వేలు ఆర్థిక సహాయం

<u>వేములపల్లి ప్రభాతవార్త:</u>

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన జెరిపోతుల సతీష్-స్టాలిన్‌తో పాటు అదే గ్రామానికి చెందిన రెమడాల బిక్షంలు ఆర్థిక పరిస్థితి బాగులేక ఇబ్బంది పడుతున్నారు. ఇరువురి పరిస్థితిని తెలుసుకున్న అంబేద్కర్ యూత్ మేమున్నామంటూ ముందుకు వచ్చి బుధవారం జెరిపోతుల సతీష్-స్టాలిన్‌కు రూ.25వేలు, రెమడాల బిక్షంకు రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన యూత్ కమిటీ సభ్యులక్ యూత్ కమిటీ అధ్యక్షులు రేమడాల సతీష్, ప్రధాన కార్యదర్శి వల్లమల్ల పరమేష్, ఉపాధ్యక్షుడు పుట్టల మాదేశ్, సహాయ కార్యదర్శి ఈట నాగరాజు, కోశాధికారి జెరిపోతుల తిరుమలేష్‌లు ధన్యవాదాలు తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

<u>తుర్కపల్లి ప్రభాతవార్త :</u>

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొలుగు మండల కేంద్రానికి చెందిన చిన్నన్న మైపాల్ మైపాల్ రెడ్డి అతని భార్య నవ్యతో కలిసి ములుగు మండల కేంద్రం నుండి తుర్కపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా భువనగిరి నుండి జగదేవ్పూర్‌కు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించడంతో మహిపాల్ రెడ్డి మృతి చెందడం జరిగిందని ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నటట్లు తెలిపారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌కు వినతి

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



ఆలేరు మున్సిపల్ పరిధిలోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు డ్రైనేజ్ సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక చైర్మన్ కార్యాలయం ఆవరణం ముందు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంటనే చైర్మన్ కేసీఆర్ కాలనీ సందర్శించి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గట్టు రాజు, సంతోష్, ఎస్‌కే.మహమూద్, జింకల భరత్, టీంకు, మొండరాజు తదితరులు పాల్గొన్నారు

# మోదీ మూడోసారి అఖండ విజయంతో గెలవాలని ప్రత్యేక పూజలు

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అఖండ విజయంతో మూడోసారి గెలవాలని కోరుకుంటూ బుధవారం మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు హోమం నిర్వహించారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని కోరుకుంటూ శివాలయంలో అభిషేకము, హోమము నిర్వహించిన్నట్లు చెప్పారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

<u>*నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త*</u>

నేరేడుచర్ల పట్టణంలో జాన్‌పహాడ్ రోడ్డు నందు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఎస్‌ఆర్ ఫ్రైడ్ ఏసి ఫంక్షన్‌హాల్ నుండి రాఘవేంద్ర మిల్లు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదు య్త్ స్థంభాలు మార్చే పనులు చేపడుతున్నందున ఉదయ ం 7గం.ల నుండి 11 గం.ల వరకు విదు య్త్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెకే దక్కుతాయి

## -మాజీమంత్రి జానారెడ్డి

*మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త*

ఈనెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జానారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ కాంగ్రెస్‌పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మంచి మెజార్టీతో గెలవబోతున్నాడని, కేంద్రంలో ఇండియాకూటమి అధికారంలోకి రావాలనిప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. తాను ఏనాడు పార్టీ టిక్కెట్లు, పదవులు అడగలేదని, ప్రజాదరణ చూసి తనకు అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అందోళనలు మొదట నల్లగొండ నుండే ప్రారంభం అయ్యాయని, రాష్ట్రం ఏర్పాటుకు సోనియాగాంధీని ఒప్పించడంలో నా పాత్ర ముఖ్యమైందన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాల వల్లనే ప్రజల్లో అదరణ కోల్పోయి కెసిఆర్ మాటలు ప్రజలు విశ్వసించట్లేదన్నారు. పదవి ఉన్నా లేకపోయినా తానెప్పుడు ప్రజలకు అందుబాటులోనే ఉన్నానని, కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల



లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, తమ్ముడబోయిన అర్జున్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, పగిడి రామలింగయ్యయాదవ్, బసవయ్యగౌడ్, చిలుకూరి బాలు, కుర్రా లింగయ్యయాదవ్, కోట శ్రీనివాస్‌రావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, మెరుగు శ్రీనివాస్,మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇంజమూరి లలిత, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టీల యాజమానులపై చర్యలు తీసుకోవాలని అర్డీఓకు ఫిర్యాదు

*మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త*

ఇటుకబట్టీల యాజమానులపై చర్యలు తీసుకోవాలని బుధవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలోని అర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి మూడావత్ జగన్ పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీలో ఉన్న ఇటుకబట్టీల కారణంగా దుమ్ముతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కెసిఆర్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు వెళ్లేందుకు రహదారిని ఇటుబట్టీల యాజమాన్యాలు అక్రమించుకున్నారన్నారు. కాలుష్య వారణ చర్యలు చేపట్టకపోవడంతోఅ కాలనీలో నివసించే ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పేద ప్రజల జీవితాలతో చెలగాటమడుతున్నారని, ఇటుకబట్టీలయాజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో వీరన్న, జావిద్, ఫర్వేజ్, బిస్మిల్లా, తరుణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకురాలి మృతి పట్ల సంతాపం

*పెన్‌పహాడ్,15మే,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు,మాజీ వార్డు సభ్యులు గంటేపంగి మల్లమ్మ మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె మృతిపట్ల మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బుధవారం సంతాపం తెలిపారు.ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి మల్లయ్య ఎంతో కృషి చేశారని అన్నారు.ఆమె మృతి కుటంబానికి ,పార్టీకి తీరని లోటన్నారు.సంతాపం తెలిపినవారిలో గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, మాజి ఎంపిపి మండలి జ్యోతి పిచ్చయ్య, ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటర్ అడ్మిషన్‌లకు ఆహ్వానం

*పెన్‌పహాడ్,15మే,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులనుండి ధరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గుంజ ప్రమీల తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూపుల్లో ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని,పద తరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఫీజు లేదని తెలిపారు. ఈ నెల 10 నుండి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో లేదా నేరుగా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు.విద్యార్థులు. తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9133033320 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# చండూరు మున్సిపాలిటీలో వరుస దొంగతనాలు

*చండూరు,15మే,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో వరుస దొంగతనాలు జరుగుతునా యని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని , వస్తువులు,డబ్బులు,బంగారం జాగ్రత్తగా దాచుకోవాలని ఎస్ఐ ఉప్పు సురేష్ అన్నారు.రెండో వార్డులోని సర్దార్ కాలనీలో మాదగోని ప్రతాప్ తన సొంత ఇంటి నివాసంలో బంగారు గొలుసు చోరీకి గురి అయ్యింది.మంగళవారం రాత్రి 9 గంటలకు రోజువారీగా తన బంగారు గొలుసు తీసి సెల్ఫ్‌లో వేశారు.తెల్లారి బుధవారం లేచి చూసే సరికి తన మూడు తులాల బంగారు గొలుసు కనబకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకుంటామని,నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వస్తువులపట్ల అశ్రద్ధవహించవద్దని ఎస్ఐ అన్నారు.

# మార్తమ్మ మృతి పట్ల పాస్టర్ల సంతాపం

*పెన్‌పహాడ్,15మే,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ధూపహాడ్ ఎల్ జె ఆర్ చర్చిలో పాస్టర్‌గా కొనసాగుతున్న పాస్టర్ గంటేపంగి ఇమ్మానియేల్ మాతృమూర్తి మారమ్మ (70) తన స్వగ్రామమైన మండలంలోని నారాయణ గూడెం గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం సూర్యాపేట జిల్లా పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బిజెప్ రెవరెండ్ డాక్టర్ దుర్గ ప్రభాకర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళలర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ.బొక్క ఏలియా రాజు, సూర్యాపేట రూరల్ పాస్టర్ యల్క ప్రభాకర్, పాస్టర్ కొండేటి లాజర్,ఉన్నారు.



## మిర్యాలగూడ వార్త

# కారు ఢీకొని వృద్దుడి మృతి

*మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త*



కారు ఢీకొని వృద్దుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో జరిగిం ది.మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణానికి చెందిన గౌరు మట్టయ్య(70) పది నెలలుగా కొత్తగూడెంగ్రామంలో ఉన్న దయా నంద్ వృద్దాశ్రమంలో ఉంట ున్నాడు. కాగా బుధవారం అశ్రమం సమీపంలో ఉన్న కిరాణాషాప్‌కు నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి వెంట నడుచుకుంటూ వెళ్తుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మట్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# జంకుతండాలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

## -బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్యప్రసాద్

*మిర్యాలగూడ,మే 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలంలోని జంకుతండా గ్రామపంచాయతీలో ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుకనపర్తి సత్యప్రసాద్ కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను బుధవారం అయన పరిశీలించారు. వీది వీధి తిరిగి స్థానికులను తాగు నీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను స్థానికుల ద్వారా సమాచారం తీసుకొని జంకుతండా గ్రామ కార్యదర్శిప్రశాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు విజయనాయక్, కిషన్‌నాయక్, కో-అర్డినేటర్స్ నరేష్‌నాయక్, సుబ్రహ్మణం, రాజు, అంజి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం,15మే,ప్రభాతవార్త:*



మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో మంగళవారం పిడుగు పడిన ఘటనలో క్షతగాత్రులైన కుటుంబాలను బుధవారం తహసీల్దార్ గాజుల ప్రమీల పరావర్శించారు.ఈ సందర్భంగా బాధితుడు చాగంటి సిద్ధార్థ ఆరోగ్య పరిస్థితి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దైవం ప్రదీప్ ఆరోగ్య పరిస్థితిపై కటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి ఘటనలు జరిగే ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు,అకాల వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి కంచి రమేష్ ,తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ,, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఆలేరు నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరయ్యారు.. ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీగా ఎక్కడాలేరన్నారు. ఎంపీగా చామల కిరణ్ కుమార్ కోసం నిరంతరం పని చేశామని, ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ ఇస్తామన్నారు.. ఎంపీ చామలతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మరిన్ని నిధులు తీసుకుని వచ్చి ఆలేరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎలక్షన్స్‌లో ప్రతి నాయకుడిగా తోడ్పాటుగా ఉంటామన్నారు.. మల్లన్న కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.



# ఎం.ఎల్.సి ఎన్నికలకు ఎర్పాట్లు

## మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎం.ఎల్.సి ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. బుధవారం ఎం.ఎల్.సి ఎన్నికలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఎన్నిక ఉన్నందున జిల్లాలోని ప్రతి డివిజన్‌లో ఎక్కడ కూడా ఎం.సి.సి వైలేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి బృందాలు నిఘా పెంచాలని, అదేవిదంగా 71 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పరిశీలన చేయాలని సూచించారు. ఎం.ఎల్.సి ఎన్నికల నిర్వహణపై 16న గురువారం ఏర్పాటు చేసే సమావేశానికి నోడల్ అధికారులు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ అప్పారావు, ఆర్.డి.ఓలు సూర్యాపేట వేణుమాధవ్, హుజూర్‌నగర్ శ్రీనివాస్, కోదాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహారంలో పురుగులు ప్రత్యక్షం

## నిర్లక్ష్య ధోరణితో యాజమాన్యం



**చండూరు రూరల్,15మే,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోని చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహారంలో పురుగులు ప్రత్యక్షం కావడం కలకలం రేపుతోంది.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం 7గంటల సమయంలో చండూరు మున్సిపాలిటీలో గల చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లోకి వెళ్లిన కస్టమర్లు మద్యం ,ఫుడ్ ఆర్డర్ చేస్తుండగా, ఆహారంలో కలుపుకోవడానికి టేబుల్‌పై నిల్వ ఉంచిన పెప్పర్ సాల్ట్ డబ్బా నిండా పురుగులు పారాడుతూ కనిపించాయి. సదరు బార్ అండ్ రెస్టారెంట్ సిబ్బందిని,యజమానిని వివరణ అడిగిన కస్టమర్లకు నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో కంగుతిన్న కస్టమర్లు ఇక చేసేదిమి లేక వెనుతిరిగారు. అసహనానికి గురైన కస్టమర్లు అక్కడ పురుగులు పట్టి ఉన్న పెప్పర్ సాల్ట్ ,ఆహార పదార్థాలను ఫోటోలు ,వీడియోలు తీసి రెస్టారెంట్ యాజమాన్యం నిర్లక్ష్యపు తీరును బట్టబయలు చేశారు.అనునిత్యం రద్దీగా ఉండే బార్ అండ్ రెస్టారెంట్‌లో ప్రత్యక్షంగా కనిపించే టేబుల్‌మీద ఉన్నటువంటి ఉప్పు,పెప్పర్ సాల్ట్,టేబుల్స్ శుభ్రంగా లేక పురుగులుపట్టి ఉంటే , వారు రెస్టారెంట్ లోపల తయారు చేస్తున్నటువంటి సప్లై చేస్తున్న ఆహారంలో ,మద్యంలో ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో ,ఎన్ని కల్తీలు జరుగుతున్నాయో,ఎన్ని పురుగులు పట్టి ఉన్నాయో అంటూ మీడియా ముందు ఆధారాలను చూపిస్తూ కస్టమర్లు వాపోయారు.చండూరు మున్సిపాలిటీలో ఉన్న ఈ బార్ అండ్ రెస్టారెంట్‌లో బార్ యాజమాన్యం ,సిబ్బంది వినియోగదారుల మధ్య క్రమం తప్పకుండా ప్రతి నిత్యం ఎన్నో గొడవలు జరుగుతుండటం పైఅధికారులు,సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రెస్టారెంట్‌లో ఎన్నో అవకతవకలకు తావిస్తుందని చెప్పకనే చెప్పవచ్చని స్థానిక ప్రజలంటున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు త్వరగా స్పందించి సదరు చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకొని కస్టమర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. బుధవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో 74.03 శాతం పోలింగ్ నమోదు అయిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా మరో 2 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. 7 నియోజకవర్గాల నుండి ఈవీఎంలు జిల్లా కేంద్రంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామని, ఈ స్ట్రాంగ్ రూములలో మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉంటుందని తెలిపారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టబద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి ఈ నెల 2న నోటిఫికేషన్ విడుదలైందని, ఈ నెల 13న నామినేషన్లు వేసిన వారిలో 11 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ఈ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఈ ఉప ఎన్నిక నియోజకవర్గ పరిధి 12 జిల్లాలలో ఉందని, 12 మంది అదనపు కలెక్టర్లు ఏ ఆర్ఓలు ఉన్నారని, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టుకోవచ్చని, దానికి సంబంధించిన అనుమతులు జిల్లా స్థాయిలో నైతే ఏఆర్వోల వద్ద అనుమతి తీసుకోవాలని, మొత్తం నియోజకవర్గమైతే నల్లగొండలోని ఆర్వో కార్యాలయంలో అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పార్లమెంట్ ఎన్నికల లాగానే ఉంటుందని, అభ్యర్థులు ఏవైనా ప్రకటనలు ఇవ్వాలనుకఉంటే ఎంసీఎంసీ వద్ద ప్రి సర్టిఫికేషన్ తీసుకోవాలన్నారు. ఈ నెల 27న పోలింగ్ ఉంటుందని, నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లు ఏర్పాటు చేశామని అకనకడినుండే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల పంపిణీ ఉంటుందని, పోలింగ్ అనంతరం 12 జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్స్‌లు అన్నీ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌కి తరలిస్తామని తెలిపారు. జూన్ 5న నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ మీడియా సమావేశానికి సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

# ఆహ్లాదం, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న 100 సంవత్సరాల రావి చెట్టు





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సుమారు 100 సంవత్సరాల రావి చెట్టు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి కొద్ది రోజులపాటు ఎలాంటి ఆకులు లేకుండా బోసిగా ఆశ్చర్యంగా కనిపిస్తోంది. మే మాసం ప్రారంభం లోనే లేత ఆకులతో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. తర్వాత పూర్తిస్థాయి ఆకులతో నిండుగా ఎంతో పచ్చగా ఆనందం కనువించు చేస్తూ కనిపిస్తుంది. దాదాపు 100 సంవత్సరాల చరిత్ర గల ఈ రావి చెట్టు కింద వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించారు. అనేక మంది ఉపాధ్యాయులు ఈ చెట్టు నీడలో తమ విద్యా బోధన గావించి అనేక మంది విద్యార్థులకు విద్యాదానం చేసి వారి కుటుంబ సభ్యులకు చక్కటి మార్గదర్శకత్వాన్ని అందించారు. దీంతో అనేకమంది గొప్పవాళ్లు కాగా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో రాణించేలా విద్యను ఈ చెట్టు నీడలో అభ్యసించారు. ఆ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు పాఠశాల గురించి రావి చెట్టు గురించి తప్పకుండా తెలియజేస్తూ ఏదో ఒక సమయంలో చూపిస్తూ ఉంటారు. అంతటి గొప్పనైన చరిత్ర గల విలువైన ఈ రావి చెట్టు పెద్ద పెద్ద గాలులకు నేలరాలకుండా చుట్టూ గద్దెని కూడా ఏర్పాటు చేశారు. వేసవి సమయంలో అనేక మంది ఈ చెట్టు కింద కూర్చుని సంతోషంగా గడుపుతారు.

# మహిమాన్విత క్షేత్రం సాయి మణికంఠ ఆలయం

ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

<u>*కట్టంగూర్, మే 15,ప్రభాతవార్త*</u>

మండల కేంద్రమైన కట్టంగూర్‌లోని సాయి మణికంఠ దేవాలయం మహిమాన్విత క్షేత్రంగా బాసిల్లుతుందని ఆలయకమిటీ ఛైర్మన్,ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ 14వ వార్షికోత్సవ కార్యక్రమం కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల కేంద్రమైన కట్టంగూర్‌లో ప్రధాన పట్టణాలకు ధీటుగా 14 ఏళ్ల క్రితం సాయి మణికంఠ దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు.ఈఆలయ నిర్మాణం జరిగిన తర్వాత ఈ ప్రాంతమంతా దినదిన అభివృద్ధి చెందడంతోపాటు ఈఆలయానికి వచ్చి కోరికలు కోరితే అవి నెరవేరి మహిమాన్విత ఆలయంగా ప్రసిద్ధి చెందిందన్నారు.దాతల సహకారంతో ఆలయం పక్కన కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు కార్యాలయం, పూజారి వసతి గృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు. జూన్ రెండో తేదీన 14వ ఆలయ వార్షికోత్సవ పూజా



కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పోగుల నరసింహ, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్‌గుప్తా, ఆలయ అర్చకులు కొట్టారు సత్యనారాయణశర్మ, ఆలయ గురుస్వామి పూల గురుస్వామి, కమిటీ సభ్యులు కడవేరు మల్లి కార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు,మన్నెం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారణం లేకుండా సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>



మహిళలకు కాన్పులో ఏ కారణం లేకుండా సిజేరియన్ చేస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కేకే నర్సింగ్ హోమ్, నిర్మల హాస్పిటల్, జయలక్ష్మి హాస్పిటల్‌లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, హాస్పిటల్ పనితీరును పరిశీలించారు. ఆస్పత్రుల నిర్వహణలో అసంతృప్తి వ్యక్తం చేశాసరు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నిబంధనలకు విరుద్ధంగా పలు ఆస్పత్రులలో సాదరణలు కాన్పుల కంటే సిజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారని మండిపడ్డారు. కాన్పు విషయంలో ప్రతి గర్భవతులను సిజేరియన్ చేస్తే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఏ కారణం లేకుండా సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తీసుకొని హాస్పిటల్‌ను సీజ్ చేస్తున్నామని హెచ్చరించారు. మహిళలకు కాన్పూలలో అవసరం లేకున్నా సిజేరియన్ చేస్తే అనేక అరోగ్య సమస్యలు తలెత్తి అనారోగ్యాలకు కారణాలు అవుతారని అన్నారు. అవసరం లేకున్నా సిజరిన్ చేస్తే, తల్లులకు శరీరంలో హిమోగ్లోబిన్, ఐరన్, పోలిక్ యాసిడ్, బీ6, బి12తో పాటు క్యాల్షియం, విటమిన్ సీ, విటమిన్ డిలు నరాల బలహీనత ఏర్పడి అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని ప్రిన్స్ హాస్పిటల్, మహేంద్ర హాస్పిటల్, గాయత్రి హాస్పిటల్‌లకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, తిరిగి వారి విచారణ అనంతరం జిల్లా కలెక్టరన ఆదేశాలనుసారం తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు గర్భధారణ సమయంలో గర్భిణీ స్త్రీలు డాక్టర్ సలహాలు పాటించి 9 నెలలు నిండే వరకు ఆరోగ్యాలను కాపాడుకొని సాధరణ కాన్పులకు ముగ్గు చూపాలని తెలిపారు. గర్భిణీలు డెలివరీ విషయం లో ఉమ్మునీరు లోపం రాకుండా రక్త శాతం పెంచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్, డెమో మధు సూదన్ రెడ్డి, సిహెచ్ఓ నగేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించిన ఆర్డీవోపై చర్య తీసుకోవాలి

<u>*నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త*</u>

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీఛార్ జ చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేరేడుచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య, బి.అక 2య్యబాబులు ఖండించారు. బుధవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఆర్డీవో, పోలీసులపై చర య్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒకే రకమైన రెమ్యునరేషన్ ఇవ్వాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ (పివో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపివో)లకు రోజుకు రూ.600లు, అదర్ పోలింగ్ ఆఫీసర్ (ఒపివో)లకు రూ.400, రాష్ట్ర ప్రభుత్వం జివో.నెం.691ని ఈనెల 11న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో పివో, ఏపివోలకు రూ.3150లు చెల్లించగా, నారాయణ్‌ఖేడ్‌లో రూ.2400లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రమంతటా ఒకే విధమైన రెమ్యునరేషన్ చెల్లించాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ సిబ్బందికి రెము న్యనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు నారాయణఖేడ్‌లో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీవో ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేసి ఉపాధ్యాయులను గాయపరిచారని, నిబంధనలు పాటించకుండా ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీవో పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి రెమ్యునరేషన్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిండి యువత చేయూత

<u>*డిండి, మే 15,ప్రభాతవార్త*</u>

డిండి మండలకేంద్రానికి చెందిన పలువురు డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కులమత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహకిరస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా బుధవారం బుషిపాక ఇద్దమ్మ మృతిచెందడంతో కమిటీ సభ్యులు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో డిండి చేయూత కమిటీ సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, అబ్దుల్ ఖయ్యూమ్, కటికర్ల లింగమయ్య, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, కొంపెల్లి వేణుగోపాల్, కొట్ర మధు, దుబ్బ రవి, గౌస్, గుర్రం శేఖర్, మల్లేష్, మధు, మునగపాటి శ్రీను, గుర్రం శేఖర్, చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం ఆంజనేయులు, బోలే శైలేష్, రమేష్, శివశంకర్ తదితరులు ఉన్నారు.



# నేరేడుచర్లలో వికసించిన మే పుష్పం

<u>*నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త*</u>



నేరేడుచర్లలో ప్రముఖ వ్యాపారవేత్త నిమ ్మగడ్డ సుబ్బారావు అన్నపూర్ణ గృహంలో మే పుష్పం బుధవారం వికసించింది. ప్రతి సంవత్సరం మే నెలలో మాత్రమే ఈపుష్పం వికసిస్తుంది. స్థానిక నిమ్మగడ్డ సుబ్బారావు నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లో ఈ పుష్పాన్ని పెంచుతుండగా నేడు వికసించింది. వికసించిన పుష్పాన్ని అపార్ట్‌మెంట్ వాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు, సే ్నహితులు తిలకించారు. మే నెలలో సకాలంలో వికసించిన ఈ పుష్పాన్ని తిలకించి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు, పారాయణములు

<u>*మేళ్లచెరువు మే 15 ప్రభాతవార్త*</u>

స్థానిక గణపతిసా ్వమి ఆలయంలో, శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో గల శ్రీవిఘ్నేశ్వర ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతి స్వామి ్వారికి సహస్రనామ అర ్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అ ర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష ్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

-ప్రేమ వివాహంలో గత రెండు నెలల క్రితం భార్య మృతి..

-జైలు జీవితం గడిపి వచ్చిన భర్త, బుధవారం ఉరి వేసుకుని మృతి

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>



ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న పాపానికి రెండు నెలల క్రితం భార్య పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే బుధవారం భర్త ఉరి వేసుకుని మృతి చెందాడు. భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామానికి చెందిన కట్కూరు మనోహర్, పల్లెర్ల భూమిక రెండు నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కుటుంబ తగాదాల వల్ల భార్య పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటనలో రెండు నెలల క్రితం కేసు కాగా జైలు శిక్ష అనుభవించిన మనోహరం సోమవారం చీమల కొండూరుకి చేరుకున్నాడు. బుధవారం ఉరివేసుకుని మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# చెరువు అక్రమణకు పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు

<u>*వేములపల్లి ప్రభాతవార్త:*</u>

చెరువును పుడబోసి హద్దులు తొలగించి అక్రమణకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామానికి చెందిన కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి, పుట్ట మహేష్‌లు కలిసి టీఎస్ 05 ఇజెడ్ 7550 జేసీబీ, 7 ట్రాక్టర్లతో బుగ్గబావిగూడెం గ్రామ శివారులోని నియామాత్ ఖాన్(పెద్ద చెరువు) చెరువులోకి అక్రమంగా ప్రవేశించి చెరువును ఆక్రమించుకొని హద్దులను తొలగించి అధికారులు అనుమతి లేకుండా చెరువు మట్టిని త్రవ్వి కొత్తగా నఖిలి హద్దులతో చెరువు శిఖం పోస్తున్నారని సమాచారం మేరకు నీటిపారుదల శాఖ మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.సాయిరెడ్డి ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

